**కువైట్‌లో కార్మిక శిబిరాన్ని ప్రధాన మంత్రి సందర్శించారు**

డిసెంబర్ 21, 2024

కువైట్ పర్యటనలో మొదటి కార్యక్రమంగా, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దాదాపు 1500 మంది భారతీయ పౌరులతో కువైట్‌లోని మినా అబ్దుల్లా ప్రాంతంలో కార్మిక శిబిరాన్ని సందర్శించారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భారతీయ కార్మికులతో ప్రధాన మంత్రి సంభాషించారు మరియు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

2. కార్మిక శిబిరాన్ని సందర్శించడం విదేశాల్లోని భారతీయ కార్మికుల సంక్షేమానికి ప్రధానమంత్రి ఇచ్చిన ప్రాముఖ్యతకు ప్రతీక. గత కొన్ని సంవత్సరాలుగా, విదేశాల్లోని భారతీయ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇ-మైగ్రేట్ పోర్టల్, మదద్ పోర్టల్ మరియు అప్‌గ్రేడెడ్ ప్రవాసి భారతీయ బీమా యోజన వంటి అనేక సాంకేతిక ఆధారిత కార్యక్రమాలను చేపట్టింది.

కువైట్ సిటీ

డిసెంబర్ 21, 2024